TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

శుక్రవారం, అక్టోబర్ 16, 2026	సంపుటి - 21	సంచిక 06	వెల - 4రూ	పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

సింగరేణిపై సమాచారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ : సింగరేణి అంశంపై సమాచారం లేకుండా మాట్లాడు తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మండి పడ్డారు. లక్ష మంది ఉద్యోగులు ఉండే సింగరేణిలో ఆ సంఖ్యను 30 వేలకు తెచ్చింది గత ప్రభుత్వమేనని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఒక్క గని కూడా రాలేదన్నారు. 2లో

ఏపీలో స్థానిక ఎన్నికల పరిశీలకులుగా 28మంది ఐఏఎస్‌లు

విజయవాడ, అక్టోబర్15: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు 28 మంది ఐఏఎస్ అధికారులను సాధారణ పరిశీలకులుగా నియమించినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. గురువారం ఎస్ఈసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వారికి స్పష్టం చేశారు. ఈ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అనుసరించే విధానాలను స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ ప్రతినిధులు తరువాయి 2లో

మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 15: డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధి వెలుపల తొలిసారిగా జాతీయ సరస్ మేళాను నిర్వహిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తోందని తెలిపారు. ఈ మేళా ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 650కి పైగా స్వయం సహాయక సంఘాలు ఏపీకి తరలివచ్చాయని వెల్లడించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు వాటికి విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించుకునేందుకు ఈ మేళా వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరువాయి 2లో

కోవిడ్ లాంటి సంక్షోభం

ఎల్‌నినో

రైతులు అప్రమత్తంగా ఉండాలి

వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు..

ఓ సీజన్ పంట వాయిదా వేసుకోవాలి..

పార్టీలు, పౌరులు ప్రభుత్వానికి సహకరించాలి

దసరా తర్వాత అఖిల పక్ష చర్చలు

ఎల్‌నినో పరిస్థితులపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చ

హైదరాబాద్ : ప్రపంచాన్ని ఎల్‌నినో విపత్తు వణికిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. 100 దేశాల్లో ఎల్‌నినో ప్రభావం ఉందని ఐక్యరాజ్య సమితి వెల్లడించిందని గుర్తు చేశారు. దీనివల్ల తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని చెప్పారు. అన్ని జీవరాశులపై ఈ ఎల్‌నినో ప్రభావం ఉందని పేర్కొన్నారు. కోవిడ్ లాంటి సంక్షోభం ఎల్‌నినో అని అభివర్ణించారు. ఈ 75 ఏళ్లలో చాలా సార్లు ఎల్‌నినో వచ్చిందని వివరించారు. ఎల్‌నినో ఓ ప్రకృతి విపత్తు అని అన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఈ విపత్తును ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రజలతో పాటు రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఎల్‌నినో విపత్తు వచ్చిందని విశదీకరించారు. చేయిదాటనున్న పరిస్థితులు.. ఎల్‌నినో విషయంలో శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారని తెలంగాణ సీఎం గుర్తు చేశారు. ఎల్‌నినో వల్ల చేయిదాటే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాభావంపై రైతులను ముందే హెచ్చరించామని పేర్కొన్నారు. ఈ ఎల్‌నినోను ఎదుర్కోవడానికి కార్యాచరణ చేపట్టామని అన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు చర్యలు కూడా చేపట్టామని వివరించారు. ఎండల తీవ్రత బాగా పెరిగిందని చెప్పారు. వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. విద్యుత్‌తో పాటు నీటి అవసరాలు కూడా పెరుగుతున్నాయని వివరించారు. అయినా డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. తరువాయి 2లో

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు

మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం

హైదరాబాద్ : సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 12 ఏళ్ల తర్వాత కేటీఆర్‌కు సింగరేణి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. సింగరేణిని బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా వాడుకుందని ఆరోపించారు. సింగరేణి ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగా కేటీఆర్ వాఖ్యలు ఉన్నాయని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి టెండర్లు పారదర్శకంగా జరుగుతున్నాయని.. అందుకే కొన్ని శక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. సింగరేణి సంస్థను పదేళ్లు నడిపింది కేటీఆర్ కుటుంబ సభ్యులు కాదా అని నిలదీశారు. కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకో అంటూ హితవుపలికారు. బీఆర్ఎస్ విధానాల వల్లే సింగరేణిలో ఉత్పత్తి తగ్గిందని మంత్రి విమర్శించారు. 2లో

ధరణి, భూభారతిలో లక్షల ఎకరాల దోపిడీ

ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్ : తెలంగాణలో 22-ఏ నిషేధిత భూములు, భూ ఆక్రమణలు, ధరణి, భూభారతి పోర్టళ్లలోని అక్రమాలపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు విషయాలను ప్రస్తావించారు. 2లో

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

పారిశ్రామికవేత్తలకు గార్డియన్‌గా ఉంటాను

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా

సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : "తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా తరువాయి 2లో

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు

పచ్చి దోపిడీ

తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు. 2లో

రాహుల్ గాంధీ ప్రధాని

అవడం ఖాయం

మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : దేశ రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయని.. ఈ మార్పులే రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పైన మండిపడ్డారు. సింగరేణిని రేవంత్ రెడ్డి ప్రైవేటీకరణ చేస్తారన్న కేటీఆర్ ఆరోపణలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. సింగరేణిని భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ పార్టీనేనని.. తప్పులన్నీ వాళ్లు చేసి, వాటిని తమపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని పొంగులేటి విమర్శించారు.

విదేశీ బొగ్గు దిగుమతితో సింగరేణికి మరణశాసనం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ : విదేశీ బొగ్గు దిగుమతి పేరిట సింగరేణికి సీఎం రేవంత్ రెడ్డి మరణశాసనం రాస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ.3 వేల కోట్ల భారీ స్కాంకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నారని విమర్శించారు. 2లో

సింగరేణిపై సమాచారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్

సీఎం రేవంత్ రెడ్డికి నచ్చ చెప్పి.. వేలంలో పాల్గొని గనులు దక్కించుకున్నామని వివరించారు. తాడిచెర్ల గనులు కూడా తమ కృషేనని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి సంస్థ ఆదాయం పెరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావే ఒప్పుకున్నరని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చట్టాన్ని ఎలా దుర్వినియోగం చేయాలో కేటీఆర్‌కు తెలుసునన్నారు. ఉద్యమంలో కేటీఆర్ ఆస్తులు పెరిగాయని తెలిపారు. ఆయనకు వందల ఎకరాలు ఎలా వచ్చాయో విచారణ జరగాలని అన్నారు. కేసీఆర్ రైతులను కోటీశ్వరుడిని చేస్తానని చెప్పి.. కేవలం ఆయన మాత్రమే అయ్యారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఆయన ఎలా కోటీశ్వరుడు అయ్యాడో అందరికీ చెప్పాలి కదా అని స్పష్టం చేశారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ హైదరాబాద్ పర్యటనకు రావడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఆయన పర్యటనకు సింగరేణి నిధులు వినియోగించారనడంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైనాన్షియల్ డిజార్డర్‌గా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే తమకు సరిపోతుందని చెప్పారు. లేబర్ బోర్డుపై వస్తున్న ఆరోపణలపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. అందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. దీనిపై నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండు నెలల్లో విచారణ పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. నకిలీ సర్టిఫికెట్స్ విషయంలో కొందరిపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2018 నుంచి జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతుందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు.

ధరణి, భూభారతిలో లక్షల ఎకరాల దోపిడీ

రాష్ట్రంలో భూములను కాపాడాల్సిన ప్రభుత్వం ఈ వ్యవహారాలపై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. ధరణి, భూభారతి పోర్టల్లలో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై తాము గతంలో అసెంబ్లీలోనూ గళం విప్పినట్లు తెలిపారు. ధరణి పోర్టల్‌కు సంబంధించి నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ప్రభుత్వం బయటపెట్టడం లేదని ఆరోపించారు. భూముల వ్యవహారంలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని.. సంబంధిత అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లో అర్థంలేని మాడ్యూళ్లను ఏర్పాటు చేసి గందరగోళం సృష్టించారని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. రైతుల భూములకు సంబంధించిన కీలక వివరాలను విదేశీ సంస్థల చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు దోపిడీకి గురయ్యాయని పేర్కొన్నారు. 22-ఏ నిషేధిత భూముల జాబితా, భూ ఆక్రమణల ఆరోపణలు, భూ రికార్డుల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. భూముల రక్షణ, రైతుల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

విదేశీ బొగ్గు దిగుమతితో సింగరేణికి మరణశాసనం

ఈ విదేశీ బొగ్గు స్కాంను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను కేటీఆర్ విడుదల చేశారు. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే సీఎం రేవంత్ చీకటి ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో కావాలనే కృత్రిమ బొగ్గు కొరత, కరెంట్ సంక్షోభం సృష్టించి అదను చూసి సదరు కంపెనీని రంగంలోకి ఆయన దింపారని మండిపడ్డారు. భోత్రా లాజిస్టిక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వంతోపాటు సింగరేణి సంస్థ చేసుకున్న అన్ని రహస్య ఒప్పందాలను బయటపెట్టాలని సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికన సదరు కంపెనీని ఎంపిక చేశారో సమాధానం చెప్పాలని తెలంగాణ సీఎంను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ – బీజేపీ కలిసి చేస్తున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు సరఫరా చేసేందుకు సింగరేణిలో +9 బొగ్గు లేదని అబద్ధాలు చెప్పడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు రూ.60 వేల కోట్ల బాకీ చెల్లించకుండా సంస్థను కుప్ప కూల్చే కుతంత్రం చేస్తున్నారని రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. దేశీయ సంస్థలను పక్కనపెట్టి కమీషన్ల కోసమే విదేశీ బొగ్గు కోసం వెంపర్లాడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కమీషన్ల ముసుగులో ప్రతి టన్నుపై రూ.1,500 చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగం సిద్ధం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. దీనిని అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారంటూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణిని బలహీనపరిచి.. విదేశీ బొగ్గు దిగుమతికి జరుగుతున్న కుట్రలను చూస్తూ ఊరుకోబోమని రేవంత్ సర్కార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌పై భద్రత కరువు

వైన్ షాప్ పక్కనే బాలికల హాస్టల్ వార్డెన్ భారతిపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం లో ఉన్న సూర్య వైన్ షాప్ పక్కనే ఎస్సీ బాలికల హాస్టల్ ను పెట్టడం వల్ల అమ్మాయిలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాము, డివైఎఫ్ఐ పట్టణ కన్వీనర్ విజయ్,డివైఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ మండిపడ్డారు. కాబట్టి తక్షణమే ఎస్సీ బాలికల హాస్టల్ ను వేరే ప్రాంతానికి మార్చి విద్యార్థినులకు భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. చాలామంది పేద విద్యార్థినిలు ఇంటర్మీడియట్, డిగ్రీ, అమ్మాయిలు సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారని అలాంటి విద్యార్థినిలకు సరైన భద్రత ఇవ్వడం అధికారుల బాధ్యత అని తెలియజేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ను ఇంతకుముందు కొన్ని సంవత్సరాల నుండి గీతా మందిర్ పక్కన ఉన్న హాస్టల్ పైన భవనంలో బాలికల హాస్టల్ ఉండేది. అక్కడ సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఎస్ఎఫ్ఐ గా అనేక ఉద్యమాలు చేసి ఎన్నోసార్లు అధికారులకు ఆ యొక్క హాస్టల్ కు మెరుగైన వసతులు కల్పించాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కొన్ని నెలల కింద ఎస్సీ హాస్టల్ ను లక్ష్మీపేట ప్రాంతంలో సోమేశ్వర టాకీస్ లైన్ మెయిన్ రోడ్డు లో ఉన్న భవనానికి హాస్టల్ ను మార్చడం జరిగింది.హాస్టల్ పక్కనే సూర్య వైన్ షాప్ ఉంది.దీనివల్ల హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వైన్ షాప్ తెరిచి ఉండడంవల్ల మందుబాబులు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉండటంవల్ల హాస్టల్ విద్యార్థులకు భద్రత కరువు అంతంత మాత్రమే ఉంటుంది.కాబట్టి అక్కడ వైన్ షాప్ ఉంది అని తెలిసి కూడా హాస్టల్ వార్డెన్ భారతి హాస్టల్ ను అక్కడికి ఎందుకు తరలించారో అర్థం కావడం లేదు. కాబట్టి హాస్టల్ వార్డెన్ పై సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఇప్పటికే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే మళ్ళీ ఇప్పుడు వైన్ షాప్ పక్కన బాలికల హాస్టల్ ను తరలించడం పూర్తిగా హాస్టల్ వార్డెన్ భారతి నిర్లక్ష్యమే అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాము పేర్కొన్నారు.

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు

సింగరేణి కార్మికులకు గత పదేళ్లలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని బీఆర్ఎస్ చూసిందన్నారు. తాడిచర్ల బ్లాక్‌ను ప్రైవేటు సంస్థకు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ... ఎవరైనా చేస్తా అంటే ఊరుకోమని హెచ్చరించారు. సింగరేణి బొగ్గు నాణ్యతకు అనుగుణంగా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదన్నారు. జీ9 బొగ్గును సింగరేణి సరఫరా చేస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. యాదాద్రి థర్మల్ పవర్‌కు ప్రతి సంవత్సరం 14 మిలియన్ బొగ్గు అవసరమని.. దానికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి ఎందుకు పెంచలేదని నిలదీశారు. కొత్త గణులపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. ఇప్పుడు అదే సమస్యగా మారి యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు ఇబ్బందిగా మారిందని.. తమ ప్రభుత్వం వచ్చాక నైనీ కోల్ బ్లాక్ నుంచి యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తి నుంచి సరఫరా వరకు సాంకేతిక పర్యావేక్షణ ఉందని తెలిపారు. బొగ్గు మాయం అనేది కేవలం రాజకీయ ఆరోపణే అని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టెండర్ల విధానమే ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. అప్పుడు తప్పు కానిది ఇప్పుడు ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత పదేళ్లు సింగరేణి కాంట్రాక్టులన్నీ బీఆర్ఎస్ నేతల అనుచరులకే కట్టబెట్టారని.. కళ్లున్నా చూడలేని కబోధిలా కేటీఆర్ మారారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులే లేరని కేసీఆర్ ప్రకటించారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు ఉద్యోగులకు దసరా బోనస్ ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

కోవిడ్ లాంటి సంక్షోభం ఎల్‌నినో

విద్యుత్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తూ.. రైతులు, పరిశ్రమలకు సరఫరా చేస్తోందని అన్నారు. ఎండాకాలం పంటలు వేయడం మానుకోవాలని రైతులకు సీఎం రేవంత్ సూచించారు. ఒక సీజన్ పంటను వాయిదా వేసుకోవాలని వారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎవరో చెప్పిన మాటలను నమ్మొద్దంటూ రైతులకు స్పష్టం చేశారు. రైతులతోపాటు రైతు కూలీలకూ కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకున్నాయని వివరించారు. రైతు కూలీలను ఉపాధి హామీ పని ద్వారా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉపాధి కూలీల ద్వారా చెరువులు, కుంటలను వచ్చే వర్షాకాలానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకాలతో ఎల్‌నినో విపత్తును ఎదుర్కొందామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. పైశాచిక ఆనందం పొందుతున్న కొందరు.. రాష్ట్ర పరిస్థితిని చూసి కొందరు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి సీఎం రేవంత్ విమర్శించారు. ఎల్‌నినో పరిస్థితులపై అఖిలపక్షంతో సబ్ కమిటీ చర్చలు జరుపుతుందని తెలిపారు. త్వరలో కేంద్రానికి నివేదికలు అందించి.. సాయం కోరుతామని అన్నారు. అవసరమైన విద్యుత్ కొనుగోలుకు సాయం చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. కేంద్రం నుంచి విద్యుత్ కొనుగోలుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో కేంద్రాన్ని సాయం కోరుతున్నామని చెప్పారు. కోవిడ్ సమయంలో తాము రాజకీయాలు చేయలేదని వివరించారు. ప్రధాని ఇచ్చిన ప్రతి పిలుపును అమలు చేశామని గుర్తు చేశారు. వ్యాక్సిన్ వచ్చే వరకు కోవిడ్ విషయంలో జాగ్రత్త పాటించామని తెలిపారు. కోవిడ్ నాటి స్ఫూర్తినే ఇప్పుడు రాజకీయ పార్టీలు చూపాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలు, పౌరులు ప్రభుత్వానికి సహకరించాల్సిన సమయమిదని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తును అందరం కలిసి ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. సాగునీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నోరు లేని మూగ జీవాలను కాపాడుకోవాలని సూచించారు. చలికాలంలోనే ఎండాకాలాన్ని మించిన వేడి కనిపిస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. సాగు, తాగునీటితోపాటు విద్యుత్ విషయంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. నాడు కాంగ్రెస్ పార్టీ జై జవాన్.. జై కిసాన్ నినాదం తీసుకుందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దసరా తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్షంతో చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కేంద్రంలోని పెద్దలను కలుస్తాం.. అఖిలపక్షం తర్వాత కేంద్రంలోని పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఎల్‌నినోపై నిరంతరం చర్చలకు భట్టి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ నియమించినట్లు చెప్పారు. ఏ రోజుకారోజు వివరాలు తెలిపేందుకు నోడల్ అధికారిని నియమిస్తామని ప్రకటించారు. ఎల్‌నినోపై నోడల్ ఆఫీసర్‌గా మాజీ సీఎస్ కె. రామకృష్ణారావు నియమించినట్లు వెల్లడించారు. నోడల్ ఆఫీసర్ ఇచ్చిందే అధికారిక సమాచారంగా భావించాలని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

నిలుపుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు. మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు. సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు. పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలి.. సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందడం సంపూర్ణ ప్రగతి కాదని, తమతోపాటు మరో పదిమందిని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కూడా వారితో కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు స్వాగతం పలికిన భట్టి విక్రమార్క, వ్యాపారాలు విస్తరించుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు సహకరించాలని కోరారు.

ఆ హోటల్ ఆదాయం రోజుకు రూ.75 లక్షలు..

కేటీఆర్‌పై వెంకట్ బల్మూర్ తీవ్ర ఆరోపణ

హోటల్ ఆదాయం రూ.5 కోట్ల నుంచి రూ.175 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్న

ఆరోపణలపై చర్చకు సిద్ధమని కేటీఆర్‌కు సవాల్

త్వరలో సిరిసిల్ల బాగోతం కూడా బయటపెడతానన్న బల్మూరి

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై శాసనమండలి ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గతంలో చెప్పినట్టుగానే కేటీఆర్ చీకటి బాగోతాలను వరుసగా బయటపెడుతూనే ఉంటానని, అందులో భాగంగానే ఆయన హోటల్ వ్యాపారానికి సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్ల షేర్ విలువ ఉన్న డెక్కన్ సరాయ్ హోటల్ ఆదాయం పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాను ఆరా తీయగా విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని బల్మూర్ అన్నారు. కేటీఆర్ ఐటీ మంత్రిగా, షాడో ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బహుళజాతి సంస్థ లను బెదిరించి, తమ కంపెనీలకు చెందిన ఫుడ్, ఈవెంట్స్, మీటింగ్స్ వంటివి తన హోటల్‌లోనే నిర్వహించేలా ఒప్పందాలు చేయించుకున్నారని విమర్శించారు. ఈ ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఇది కేటీఆర్, ఆయన టీమ్ చేస్తున్న నయా దందా అని అభివర్ణించారు. ఆ హోటల్ రోజువారీ ఆదాయం సుమారు రూ.75 లక్షలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తాను చేసిన ఆరోపణలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని బల్మూర్ స్పష్టం చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే తన ఆరోపణలపై స్పందించాలని సవాల్ విసిరారు. అంతేకాకుండా, త్వరలోనే కేటీఆర్‌కు సంబంధించిన “సిరిసిల్ల చీకటి బాగోతం” కూడా బయటపెడతానని వెంకట్ బల్మూర్ హెచ్చరించారు.

కోటమైసమ్మ జాతరకు సర్వం సిద్ధం

శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి,: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలోని ప్రసిద్ధ శ్రీ కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర మహోత్సవానికి ఆలయ కమిటీ సన్నాహాలు ముమ్మరం చేసింది. ఉత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్, బ్రోచర్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటయ్య పాల్గొన్నారు. జాతర నిర్వహణ, భక్తులకు కల్పించనున్న సౌకర్యాలు, ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్ల గురించి నిర్వాహకులు ఎమ్మెల్యేకు వివరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆకర్షణీయమైన అలంకరణలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా విజయవంతం కావాలని కోరుకుంటూ ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ

అనుచరులు, ఆప్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు నిబంధనల ఉల్లంఘనలు అని విమర్శించారు. అర్హతలు లేని వారికి కమీషన్ల కోసం పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఆగడాలు ఏమిటని ప్రభుత్వాన్ని ఆమె సూటిగా ప్రశ్నించారు. కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమని కవిత హెచ్చరించారు. తెలంగాణలోనూ మహిళా రైతుల సాధికారత చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రైతులకు, రైతు కూలీలకు చట్టపరమైన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళా రైతులకు ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రత తదితర ప్రయోజనాలు అందించాలని రేవంత్ ప్రభుత్వానికి టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యం

మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు స్థానిక మార్కెట్లకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా.. అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ‘స్వయం ఏపీ’ (ఞ్ఝుఞ్ఝుఎ ఞ్జా) కార్యక్రమం ద్వారా ఈ-కామర్స్, గ్లోబల్ మార్కెట్లతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని చంద్రబాబు తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత ప్రచారం.. మార్కెట్ సదుపాయాలు అందుబాటులోకి వస్తే వారు ఆర్థికంగా మరింత ఎదిగేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం ఒక ఎంటర్‌ప్రైజ్ కేంద్రంగా, ప్రతి మహిళ సంపద సృష్టికర్తగా మారాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ, వికసిత్ భారత్ నిర్మాణానికి రాష్ట్రం తన వంతు సహకారం అందిస్తోందని చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

ఏపీలో స్థానిక ఎన్నికల పరిశీలకులుగా 28మంది ఐఏఎస్‌లు

ఉల్లంఘించకుండా నిరంతరం పర్యవేక్షించాలని పరిశీలకులకు వివరించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే ఘటనలపై అప్రమత్తంగా ఉంటూ, నిబంధనల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకులకు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. మరో వైపు రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తులతో బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థులకు చోటు కేటాయింపు విధివిధానాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 13 నగరపాలక సంస్థలు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయితీలలో మేయర్లు, చైర్మన్‌లు, వార్డు సభ్యుల ఎన్నిక కోసం బ్యాలెట్ పత్రాల ముద్రణలో ఈ విధివిధానాలు పాటిస్తారని ఎస్ఈసీ వెల్లడించింది. బ్యాలెట్ పత్రంలో మొత్తం ఐదు టేబుళ్ల కింద వరుస క్రమంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పార్టీ, గుర్తులు ప్రచురిస్తామని పేర్కొంది.

గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ : హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మూడు జిల్లాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు, అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఈజీఎస్ కింద బతుకమ్మ ఘాట్ల వద్ద శుభ్రత, మట్టి పనులు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఏర్పాట్ల విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాల పంపిణీపై ప్రత్యేక దృష్టి.హుస్నాబాద్ నియోజకవర్గంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాల పంపిణీ కోసం ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ప్రత్యేక శిబిరాల నిర్వహణపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరిందా? అనే అంశాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు.గ్రామాల్లో డప్పు చాటింపుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు అందించే సహాయక పరికరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడైన లబ్ధిదారుడు కూడా మిస్ కాకుండా గుర్తించి, ప్రతి ఒక్కరికీ సహాయక పరికరాలు అందేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లాలో రెండు మండలాలకు ఒక రోజు, హనుమకొండ జిల్లాలో రెండు మండలాలకు ఒక రోజు, సిద్దిపేట జిల్లాలో మూడు మండలాలకు రెండు రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.శిబిరాల నిర్వహణకు ముందుగానే అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించి పూర్తి స్థాయి డేటా సిద్ధం చేయాలని తెలిపారు.

ఘనంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు.

కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్) : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకొని ఉదయం నుంచే ఎమ్మెల్యే గాంధీ ఇంటి వద్ద కోలాహలం నెలకొంది. అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులతో సందడి చేసారు. పలువురు మిత్రులు, రాజకీయ నేతలు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే గాంధీని కలిసి శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల మోతలు, కేక్ కటింగ్ లతో హోరెత్తించారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎమ్మెల్యే గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మహంకాళి నగర్ లోని ఆశా నగర్ లో ఉన్న వెంకటేష్ గౌడ్ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, పాస్టర్లు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలు గడుస్తున్నా ఎస్సీ కాలనీలో రహదారికి మోక్షం లేదు.

ఇంటి ముందు శుభకార్యం జరిగితే మరో ఇంటికి వెళ్లాలంటే ఇబ్బందులే.

కందుకూరు అక్టోబరు 15, (ది క్రైమ్ న్యూస్), :రెండు దశాబ్దాలు గడుస్తున్నా ఆ రహదారికి నేటికీ మోక్షం లభించలేదు విద్యుత్ సౌకర్యం సైతం అసంపూర్తిగానే మిగిలిపోయింది వివరాల్లోకి వెళితే కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి ఎస్సీ కాలనీలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ అంజయ్య గౌడ్ హయాంలో ఎస్సీలకు ఇళ్ల స్థలాలు అందజేశారు. గతంలో రేవెల్లె పార్వతమ్మ సర్పంచ్ గా ఉన్న సమయంలో కొన్ని రహదారులను సిసి రోడ్డు వేశారు. కాలనీకి ఆనుకొని వ్యవసాయ పొలాలు ఉండడంతో ఆ రహదారిని పట్టించుకునే నాధులే కరువయ్యారు. వర్షాకాలంలో భారీగా వరద నీరు ఇళ్లకు ఆనుకొని ఇంటి లోపల పదునెక్కుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ రహదారిని నేటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో చెట్లు పెరిగిపోయి అస్తవ్యస్తంగా తయారయింది, ఆ కాలనీలో ఒక ఇంటి ముందు శుభకార్యం జరిగితే మరో ఇంటికి తిరిగి వెళ్లాలంటే ఆ రహదారి సైతం బాగాలేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం స్థానికులే గతంలో కందుకూర్ విద్యుత్ అధికారి ఏఈ రమేష్ సహకారంతో ఆ రహదారిపై రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా నూతన పాలకవర్గం ఏర్పడి దాదాపు సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఆ రహదారికి మోక్షం లభించేల చేయడంతో పాటు ఆ రహదారిపై పూర్తిగా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

జర మా రోడ్డును మంచిగా చేయిండ్రి.

చీకట్ల బయటికి వెళ్లాలంటే భయమేస్తుంది వారంల రెండు మూడు రోజులు ఇళ్లలోకి పాములు రావడంతో చంపుతున్నాము.రోడ్డు మొత్తం కలుపు మొలిచి పాములు వస్తున్నాయి. పక్కన పొలాలు ఉండడం వల్ల ఎలుకల బాధ పాముల బాద తట్టుకోలేక పోతున్నాము. చిన్నపిల్లలు చీకట్లో తిరుగుతున్నారు. జర ఇప్పుడన్నా సిమెంట్ రోడ్డు వేస్తే మాకు జరా నయమైతుంది.

గూడెం రాజు పులిమామిడి ఎస్సీ కాలనీ వాస్తవ్యుడు.

లిసీనియర్ ఎంఈఎఫ్ నాయకుడు దోర్నాల ఆదినారాయణ దశదినకర్మ పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మధిర ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 14 : మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన సీనియర్ ఎంఈఎఫ్ మండల నాయకుడు దోర్నాల ఆదినారాయణ దశదినకర్మకా ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మధిర మండల అధ్యక్షుడు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, ఎంఎస్పీ మధిర మండల అధ్యక్షుడు మేషపోగు ఇర్మియా మాదిగ, ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ పర్సపు ఏసుకు మాదిగ పాల్గొని నివాళులర్పించారు. అలాగే మహిళా మండలి సభ్యులు సుజాత, సువర్ణ, యశోద, సీనియర్ నాయకులు రాయవరపు దేవదాస్ మాదిగ, రాయవరపు పుల్లారావు మాదిగ, ఎంఆర్పీఎస్ నాయకులు దర్శి అంబేద్కర్ మాదిగ, దాసరి ఏసుపాదం మాదిగ, ఎంఎస్పీ మండల కార్యదర్శి వేల్పుల మోహన్ రావు మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకుడు ఎస్.కె. రంజాన్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రజలకు అవగాహన.

కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి వై జంక్షన్ జాతీయ రహదారి పై ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, రహదారి భద్రత అనేది మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నళ్లను గౌరవించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన పెంపొందించుకొని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించడం సేవా సంకల్ప అభియాన్ ప్రధాన ఉద్దేశమని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమం ద్వారా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సురక్షిత ప్రయాణం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దరరా ఉత్సవాలకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం

మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్) : ప్రతి ఏటా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఈసారి కూడా అంబిర్ చెరువు కట్ట మీద ఘనంగా నిర్వహించే విషయమై ఉత్సవాలు నిర్వహించే స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లును కల్పిస్తామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మనందరం కలిసి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, నరసింహులు, సిద్దయ్యా, గిరి, సత్యం, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల వివరాలు.. బతుకమ్మ ఉత్సవాలు తేదీ : 18-10-2026 ఆదివారం రోజున టైం. : సాయంత్రం 6:00 గంటలకు స్థలం : శివమ్మా కాలనీ రామాలయం దగ్గర, అంబిర్ చెరువు కట్టమీద దసరా ఉత్సవాలు తేదీ : 20-10-2026 మంగళవారం రోజున టైం : సాయంత్రం 6:00 గంటలకు స్థలం : శివమ్మా కాలనీ రామాలయం దగ్గర, అంబిర్ చెరువు కట్టమీద

మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ అక్టోబర్ 15 : వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ మధిర నియోజవర్గ స్థాయి సమావేశం శుక్రవారం నాడుమధిర లో నిర్వహించారు. ఎమ్మెల్సీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ప్రభరి శ్రీ బద్దం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రతి ఒక్క పట్టభద్రుని కలిసి ఓటర్ల నమోదులో చైతన్యం పెంచాలని దిశా నిర్దేశం చేశారు, కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటీశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాల వ్యాప్తంగా ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా కో కన్వీనర్ చిలువేరు సాంబశివరావు, బిజెపి మధిర నియోజకవర్గ కో కన్వీనర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మర్సకట్ల స్వర్ణాకర్, బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి,టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు అనుమోల సురేష్, చింతకాని మండలం అధ్యక్షులు కొండా గోపి, బోనకల్ మండలం అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక, ముదిగొండ మండల అధ్యక్షులు అల్లిక శ్రీకాంత్, బీజేపీ జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచెం కృష్ణారావు జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, నూతక్కి నరసింహారావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొమ్మినేని కృష్ణారావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, దోర్నాల రవీంద్ర ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిలు గరిడేపల్లి వేణు దుగ్గిదేవర మణికంత బీజేపీ మధిర మండల ఉపాధ్యక్షులు యలమర్తి వీరబ్రహ్మం, జడ కృష్ణ పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, ఎమ్మెల్సీ మండల కన్వీనర్లు కోకన్వీనర్లు మరియు జిల్లా పదాధికారులు మండల పదాధికారులు వివిధ మోర్చాల అధ్యక్షులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దామరచర్లలో కుమారస్వామి ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ప్రారంభం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

దామరచర్ల. (ది క్రైమ్ న్యూస్): నల్గొండ జిల్లా దామరచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమారస్వామి ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ దినదినాభివృద్ధి చెందాలని, నిర్వాహకులు వ్యాపార రంగంలో మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము దాసు, పాతులోతు శీను, వసంత్, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి అడ్లూరి

ధర్మపురి, అక్టోబర్ 15, (ది క్రైమ్ న్యూస్) : పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖానను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి గార్లతో కలిసి గురువారం ఆయన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి తెలిపారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో గడిపేందుకు చిల్డ్రన్ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా, బస్తీ దవాఖాన ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, 7వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

9వ ఫేజ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులతో సమావేశమైన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్.

కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్): కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గాభవన్ లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయనకు పరిచయం చేసి, కాలనీలో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలు, నివాసితుల సంక్షేమం, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల అవసరాలను గుర్తించి ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అలాగే, 9వ ఫేజ్ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గ సభ్యులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, సీనియర్ సిటిజన్స్ అనుభవం, సలహాలు, మార్గదర్శకత్వం కాలనీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పెద్దల సూచనలను గౌరవిస్తూ, యువత, కాలనీ వాసుల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాలనీ అభివృద్ధి అనేది ఏ ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి నివాసితుడి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని బండి రమేష్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పనిచేస్తూ, 9వ ఫేజ్ కాలనీని పరిశుభ్రమైన, సురక్షితమైన, మెరుగైన మౌలిక సదుపాయాలు కలిగిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులకు, కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టే నిర్మాణాత్మక కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో జి. రామకృష్ణారెడ్డి, కె. రాహుల్, కె. చంద్ర మోహన్ రెడ్డి, ఎం. వీర గోవిందరావు, ఎన్. తిలక్ కుమార్, కృష్ణార్జున రెడ్డి, ఈశ్వర రెడ్డి, పి.వి. సత్యనారాయణ, యాదిరెడ్డి, వై. వెంకటరత్నం, విజయ్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ రాజు, మధుసూదన్ రెడ్డి, చారి, నందయ్య, బాబూరావు, బి. వెంకటేశ్వరరావు, కిల్లారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవజీవన్ నగర్‌లో శ్రీ లక్ష్మి విజయ గణపతి ఆలయంలో ఘనంగా నవరాత్రి పూజలు, ఇందిరమ్మ చీరల పంపిణీ.

కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్): బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో నెలకొన్న శ్రీ లక్ష్మి విజయ గణపతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు ఆహ్వానం మేరకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చీరలను పంపిణీ చేసి, మహిళల సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న చొరవను వివరించారు. నవరాత్రి పర్వదినాల్లో అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బండి రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొండకింది పుష్ప రెడ్డి, తూము సంతోష్, మధుమోహన్, జిల్లా శివకుమార్, సప్పిడి భాస్కర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'డోంట్ స్లీప్' ఎడ్జ్ అఫ్ ది సిటీ
సినిమా టీజర్ లాంచ్

మలయాళ దర్శకుడు షామ్‌దత్, యంగ్ హీరో ఇంద్ర రామ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'డోంట్ స్లీప్' ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మమ్ముట్టి నటించిన మలయాళం?తమిళ ద్విభాషా థ్రిల్లర్ 'స్ట్రీట్ లైట్స్'తో దర్శకుడిగా పరిచయమైన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్ .. ఈ చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అడుగుపెడుతున్నారు. 'చౌర్య పాఠం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇంద్ర రామ్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నారు. వీ డ్రీమ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వీ చుడామణి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆ సంస్థకు ప్రొడక్షన్ నంబర్ 2. నాగచైతన్య, విజయ్ సేతుపతి, దుల్కర్ సల్మాన్ కలిసి ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. పెళ్లి తర్వాత సంతోషంగా, ప్రశాంతంగా జీవిస్తున్న కథానాయకుడి జీవితంలోకి ఓ కల రూపంలో అనూహ్యమైన పరిణామం చోటు చేసుకుంటుంది. అతను కన్న కలల్లో ఒకటి నిజం కావడం మొదలైనప్పటి నుంచి అతని జీవితం తలకిందులవుతుంది. అతన్ని చంపాలని ప్రయత్నిస్తున్న ఓ మిస్టరీ వ్యక్తి నిరంతరం వెంటాడుతుంటాడు. ప్రాణాలు ప్రమాదంలో పడటంతో అప్రమత్తంగా ఉంటూ, తనను తాను కాపాడుకోవడానికి కథానాయకుడు పోరాడాల్సి వస్తుంది. ' 'ష్ట్రవ శ్రీనీనిణవతీ ఎనిబీ బశ్రీవవజూ, బిష్ట్రవ ఇశ్రీనీబవతీ ష్ట్రవ ణవబిబ.' అనే ట్యాగ్‌లైన్‌తో సినిమా ఉత్కంఠను పెంచుతోంది. ఇంతకుముందెన్నడూ చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు షామ్‌దత్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టే కథనం, ఆకట్టుకునే వాయిస్ ఓవర్, ప్రత్యేకమైన విజువల్ ట్రీట్‌మెంట్ టీజర్‌ను మరింత ఆసక్తికరంగా మార్చాయి. సినిమాటోగ్రాఫర్‌గా కూడా షామ్‌దత్ తన ప్రతిభను చాటుకున్నారు. అద్భుతమైన విజువల్స్‌తో సినిమా మూడ్‌ను, ఉత్కంఠను మరింత పెంచారు. గోకుల్ హర్షన్ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాల్లోని ఉత్కంఠను పెంచి ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది. 'పుష్ప: ది రైజ్', 'రంగస్థలం' చిత్రాలకు పనిచేసిన మోనికా?రామకృష్ణ ఈ సినిమా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్టేట్ అవార్డు గ్రహీత మనోజ్ ఎడిటింగ్ చేస్తున్నారు. దుల్కర్ సల్మాన్ నటించిన 'ఐ యామ్ గేమ్' చిత్రానికి పనిచేసిన సజీర్ బాబా, లూనా ఈ కథను అందించారు. ఇంద్ర రామ్ సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. విలన్ పాత్రలో రవీంద్ర విజయ్ బలమైన ముద్ర వేశారు. ముఖ్యంగా చివరి సన్నివేశంలో ఆయన నటనలోని వైవిధ్యం కనిపిస్తోంది. తబా రీమా, జోయీత బెనర్జీ, సునీల్ థాపా, ఆడుకలం నరేన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విభిన్నమైన కథాంశం, విజువల్స్, ఉత్కంఠభరితమైన కథనంతో 'డోంట్ స్లీప్' టీజర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో పాటు సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఆసక్తికరమైన థియేట్రికల్ అనుభూతిని అందించనుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాగచైతన్య గారికి, దుల్కర్ సల్మాన్ గారికి, విజయ్ సేతుపతి గారికి ధన్యవాదాలు. అలాగే ఈవెంట్‌కు వచ్చిన డైరెక్టర్లకు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. షామ్ గారు కథ చెప్పినప్పుడు నాకు చాలా కొత్తగా అనిపించింది. ఇద్దరం కలిసి కేరళ వెళ్లి లొకేషన్స్ రెక్కీ చేశాం. 15 రోజుల్లో షూటింగ్ మొదలుపెట్టాం. డీఓపీనే డైరెక్టర్ అవడం వల్ల తనకు అనుకున్నట్టుగా చేయగలిగారు. చాలా మంచి ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్న సినిమా ఇది. ఈ జర్నీలో అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మంచి క్వాలిటీతో సినిమా వచ్చింది. మా నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. శ్యామ్ గారితో నాకు చాలా ఎమోషనల్ జర్నీ. ఆయన కేవలం డైరెక్టర్ మాత్రమే కాకుండా అన్ని విభాగాల్లో కేర్ తీసుకున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. కచ్చితంగా హిట్ కొట్టబోతున్నామనే నమ్మకం ఉంది. దేవకట్ట గారు తన టైమ్ కేటాయించి కొన్ని డైలాగ్స్ రాశారు. అలాగే ఒక సాంగ్ కూడా రాశారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. డైరెక్టర్ షామ్ దత్ మాట్లాడుతూ.. నేనొక విజువల్ పర్సన్‌ని. నేను తీసిన విజువల్ సినిమాలో ఉంటుంది. అదే మాట్లాడుతుంది. ఈ వేడుకకు వచ్చిన ప్రసాద్ గారికి, నా డైరెక్టర్ మిత్రులందరికీ థాంక్యూ. వాళ్లందరూ నా కుటుంబ సభ్యుల్లాంటి వాళ్లు. ఇది రెగ్యులర్ సినిమా కాదు. చాలా కొత్త కథ. సినిమా చూసి మీరే చెప్పాలి. అందరికీ థాంక్యూ సో మచ్. చాలా మంచి టీమ్‌తో కలిసి సినిమా చేశాం. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంద్ర ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. తను అన్ని విభాగాల్లో పని చేశాడు. తనలాంటి ప్యాషనేట్ యాక్టర్ దొరకడం నాకు హ్యాపీగా అనిపించింది. హీరోయిన్ జోయీతా బెనర్జీ మాట్లాడుతూ.. తెలుగులో ఇది నా తొలి సినిమా.అందరికీ ఫస్ట్ సినిమా చాలా స్పెషల్. నిర్మాతలకు ధన్యవాదాలు. ఇంత మంచి టీమ్‌తో కలిసి పని చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. శ్యామ్ గారు నాకు ఎంతో సపోర్ట్ చేశారు. అలాగే ఇంద్ర కూడా చాలా సపోర్ట్ చేశారు. తప్పకుండా ఈ సినిమా మీరందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. అనీష్ కురువిల్లా మాట్లాడుతూ.. షామ్ గారు ప్రతి ప్రాజెక్ట్‌లో ఏదో ఒక స్పెషల్ చేసేవారు. ఇది చాలా హై కాన్సెప్ట్ ఐడియా ఉన్న సినిమా. తెలుగు సినిమాకు ఇప్పుడు చాలా ఫ్రెష్, కొత్త కంటెంట్ కావాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ.. శ్యామ్ గారు ఎంతోమందిని లాంచ్ చేశారు. ఇప్పుడు డైరెక్టర్‌గా లాంచ్ అవుతున్నారు. నిజంగా ఆయనలో చాలా మంచి డైరెక్టర్ ఉన్నారు. నాకు చాలా హెల్ప్ అయ్యారు. ఆయన చాలా మంచి వ్యక్తి. టీజర్ చూశాను. ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. నిజంగా ఒక హాలీవుడ్ కంటెంట్‌ను మీరు ఆశించవచ్చు. డైరెక్టర్ దేవకట్టా మాట్లాడుతూ.. నేను షామ్ ఎన్నో విషయాలు షేర్ చేసుకుంటాం. ఆయన లేకుంటే ప్రస్థానం అయ్యేది కాదు. తను మంచి సినిమా లవర్. ప్రస్థానం టైమ్‌లో తనను డైరెక్షన్ చేయమని చెప్పాను. కచ్చితంగా ఇది చాలా ఎక్సైటింగ్ ఫిల్మ్ అవుతుంది. ఇందులో చిన్న కామియో కూడా చేశాను. తనతో పని చేస్తున్నప్పుడు చాలా పాజిటివ్‌గా ఉంటుంది. తప్పకుండా ఈ సినిమా అందరికీ చాలా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ.. శ్యామ్ గారిలో చాలా ఆలోచనలు ఉంటాయి. అన్ని క్రాఫ్ట్స్‌పై చాలా మంచి కమాండ్ ఉంది. ఈ టీజర్ నాకు చాలా నచ్చింది. ముఖ్యంగా విజువల్స్, సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉన్నాయి. ఈ టీమ్‌కు ఆల్ ది వెరీ బెస్ట్. ఈ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఈ టీమ్ అందరికీ కంగ్రాట్యులేషన్స్. శ్యామ్ నాకు మంచి స్నేహితుడు ఎప్పటికప్పుడు కొత్త టెక్నిక్స్‌తో వస్తుంటారు. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యూ సో మచ్. నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. శ్యామ్ దత్ డీఓపీగా పనిచేసిన సినిమాల్లో 80 శాతానికి పైగా విజయాలు ఉన్నాయి. ఈ సినిమాతో దర్శకుడిగా కూడా ఆయన గ్యారెంటీగా మంచి సినిమా అందిస్తారనే నమ్మకం ఉంది. అందరికీ ఆల్ ది బెస్ట్.నటీనటులు: ఇంద్ర రామ్, రవీంద్ర విజయ్, తబా రీమా, జోయీతా బెనర్జీ, సునీల్ థాపా, ఆడుకలం నరేన్, కల్పలత, అనీష్ కురువిల్లా, వెన్నెల కిశోర్, నాగి జబర్దస్త్, డాక్టర్ భద్రం, రఘుబాబు

'ఎల్‌నినో'తో పొంచి ఉన్న కరవు

ఈ ఏడాది నైరుతి పవనాల సీజన్‌పై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపడంతో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదై దక్షిణాది రాష్ట్రాల్లో తాగునీటికి కొరత ఏర్పడడమే కాకుండా, కరవు పరిస్థితులు తాండవిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంది. అయినప్పటికీ అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు దక్షిణ భారతంలో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురియవచ్చన్న ఆశ కనిపిస్తోంది. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. ఒడిశాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. 2015 తరువాత ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాల తీరు చాలా బలహీనంగా కనిపించింది. ఎల్‌నినో బలపడుతుండడంతో వర్షపాతం మరింత తగ్గే పరిస్థితి కనిపిస్తోందన్న హెచ్చరికలు వెలువడ్డాయి. వర్షపాతం లోటు, అధిక వర్షానికి సంబంధించిన గణాంక అధ్యయనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. కరవు ప్రకటనలు చేయడానికి ఈ గణాంకాలు ప్రభుత్వానికి సహాయ పడతాయి. అయితే గణాంకాలు ఎంత ముఖ్యమైనా, వర్షాకాలం విఫలమైనప్పుడు కలిగే నష్టాలను తగ్గించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా చర్యలు తీసుకోకుంటే వాటివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ప్రస్తుత కరవు పరిస్థితులను ఎదుర్కోవడం అధికార యంత్రాంగానికి ఒక సవాలే. అయితే రాబోయే పరిస్థితులు మరింత కష్టతరంగా ఉంటాయని, సాధారణం కంటే ఎక్కువ వేడితో వేసవి వస్తుందని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం ఏర్పడిన ఎల్‌నినోను కొందరు 'సూపర్', 'సూపర్ డూపర్' అని పిలుస్తున్నా గతంలో జరిగిన ఎల్‌నినోలతో పోలిస్తే ఈ ఎల్‌నినోతో అంతటి విపత్తు సంభవించకపోవచ్చు. ఉదాహరణకు బ్రిటిష్ పాలనా కాలంలో 1877లో సంభవించిన తీవ్రమైన కరువుకు ఎల్‌నినో కూడా ప్రధాన కారణమైంది. కల్తీకి అయ్యే ఖర్చెంత? ప్రస్తుతం భారత దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు తగినంత ఉన్నాయి. దేశంలో సుమారు 602 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, బియ్యం నిల్వలు ఉన్నాయి. ఇది ప్రభుత్వం నిర్దేశించిన కనీస నిల్వల పరిమాణానికి మూడు రెట్లు ఎక్కువ. అందువల్ల వాతావరణ శాస్త్రవేత్తల్లో కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టుగా వరుసగా రెండో సంవత్సరం కూడా నైరుతి పవనాలు విఫలమైనా దేశంలో ఆహార కొరత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 15 ప్రాంతాలకు చెందిన భూభాగంలో, దేశం మొత్తం భూభాగంలో సుమారు 40 శాతం విస్తీర్ణానికి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగించే విషయం. నైరుతి పవనాల సీజన్ అధికారికంగా అక్టోబర్ 30న ముగుస్తుంది. కానీ ఈలోగా దేశంలోని మొత్తం 741 జిల్లాల్లో 313 జిల్లాల్లో తీవ్ర వర్షపాతం లోటు నమోదైంది. అంటే ఈ జిల్లాల్లో సాధారణంగా కురవాల్సిన వర్షపాతం కంటే 20 శాతం లేదా అంతకంటే తక్కువ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రమైన కరువు కోరల్లో చిక్కుకున్నాయి. కర్ణాటకలో వర్షపాతం లోటు 35 శాతం కాగా, మొత్తం 240 తాలూకాల్లో 217 తాలూకాలను కరవు ప్రాంతాలుగా కర్నాటక ప్రకటించింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (ఎన్‌డిఆర్‌ఎఫ్) నుంచి రూ. 11,000 కోట్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 53 శాతం వర్షపాతం లోటు నమోదైంది. ఆ రాష్ట్రం లోని మొత్తం 688 మండలాల్లో 388 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించింది. అంతర్ మంత్రిత్వశాఖల బృందం ఆయా రాష్ట్రాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నప్పుడు పరిశీలించి నివేదిక ఇచ్చిన తరువాత ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా సహాయం అందజేయవలసిన అవసరం ఉంది. కానీ ప్రస్తుత కరవు పరిస్థితులకు ఎల్‌నినో ఎంతవరకు ప్రత్యక్ష కారణమో, దాని ప్రభావం ఎంత బలంగా ఉందో శాస్త్రీయంగా వివరించే అధ్యయనం ఇంకా పూర్తి కాలేదు. గతంలో కరవు ప్రకటనలు తరచుగా అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలు, అంచనాలపై ఆధారపడి ఉండేవి. మస్క్ కోసం నిబంధనలు మారవు కానీ 2009 సంవత్సరం నుంచి కరవు నిర్వహణ మాన్యువల్, దానికి చేసిన సవరణలు, ఆర్థిక సంఘాల నిర్ణయాలు కరువు ప్రకటనల ప్రక్రియను మరింత కఠినతరం చేశాయి.

జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

న్యూఢిల్లీ : ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

ఓటేసేందుకు వెళుతున్న వారిపై దాడి

కడప : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల సందర్భంగా వైసీపీ మూకలు రెచ్చిపోయాయి. ఓటర్లను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నించారు. ఈ మేరకు దాడులకు సైతం తెగబడుతున్నారు. పులివెందులలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటు-వేసేందుకు కానేపల్లె నుంచి అచ్చువెల్లికి వెళ్తున్న టీడీపీ శ్రేణులపై దౌర్జన్యం చేశారు. ఓటు- వేయడానికి వెళ్తున్న వారి కారును ఆపి రౌజీయిజం చేశారు.

సిద్ధాంత పోరాటంలో
నిశ్శబ్ద విప్లవం

తమిళనాడు రాజకీయ వేదికపై దశాబ్దాలుగా నడుస్తున్న సిద్ధాంత పోరాటంలో నిశ్శబ్ద విప్లవం కనిపిస్తోంది. ఒకప్పుడు ద్రవిడ ఆత్మగౌరవం, ప్రాంతీయ స్వయంప్రతిపత్తి , హిందీ వ్యతిరేక నినాదాలతో జాతీయ పార్టీలను, ముఖ్యంగా కాషాయ రాజకీయాలను నిరంతరం శత్రువుగా చిత్రీకరించడమే తమిళనాడులో గెలుపు మంత్రంగా ఉండేది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టినప్పటి నుంచి ఆయన తమిళనాడులో అడుగుపెట్టిన ప్రతిసారీ విపక్షాలు, తమిళ జాతీయవాద సంఘాలు గో బ్యాక్ మోదీ నినాదాలతో విరుచుకుపడేవి. నల్లజెండాలు, ఆకాశంలోకి ఎగిరే నల్ల బెలూన్లు ప్రధాని పర్యటనలకు నిరసన కాన్వాయ్‌లుగా మారిన రోజులను తమిళనాడు చూసింది. కానీ, ల చెన్నై మెట్రో ఫేజ్-2 ప్రారంభోత్సవంతో పాటు రూ. 13,000 కోట్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రధాని మోదీ పర్యటించిన తీరును పరిశీలిస్తే, రాష్ట్రీయ రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఈ సారి ప్రధాని పర్యటన వేళ గాలిలో నల్ల బెలూన్లు కానీ, రోడ్లపై భయానక నిరసనలు కానీ ఎక్కడా కనిపించలేదు. రాష్ట్రంలో రవాణా, విద్య, పరిశోధన, మౌలిక వసతుల రంగాలు వేగంగా పుంజుకునేలా రూ.13,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి ప్రధాని ఇక్కడికి వచ్చారు. ఇందులో ప్రధానంగా చెన్నై మెట్రో ఫేజ్-2 మార్గం ప్రారంభోత్సవంతో పాటు ఐఐటీ మద్రాస్ బ్రెయిన్ సెంటర్ సందర్శన లాంటి కీలక అధికారిక కార్యక్రమాలు ఉన్నాయి.ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీతో కలిసి అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అటు పరిపాలన పరంగా, ఇటు రాజకీయ వర్గాల్లో ఈ భేటీ సరికొత్త చర్చకు దారితీసింది. రాజకీయ వైరుధ్యాలు పక్కనబెట్టి, ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ప్రధానితో ఒకే వేదికను పంచుకోవడమే కాకుండా, మెట్రో రైలులో పక్కపక్కనే కూర్చుని ప్రయాణించడం తమిళనాడు క్షేత్రస్థాయి రాజకీయాల్లో వచ్చిన గుణాత్మక మార్పునకు అద్దం పడుతోంది. గతంలో ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా కేంద్ర పెద్దల పర్యటనను నిరసనలతో హోరెత్తించే సంస్కృతి స్థానంలో ఇప్పుడు సంయమనం, పరస్పర గౌరవం చోటుచేసుకున్నాయి.తమిళ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియా ట్రెండ్స్‌ను విశ్లేషిస్తే.. తమిళ ప్రజల ఆలోచనా విధానంలో కూడా గణనీయమైన మార్పు వచ్చినట్లు తెలుస్తోంది. ఉచితాలు , సెంటిమెంట్ రాజకీయాల కంటే అభివృద్ధి , మౌలిక వసతుల కే తమిళ యువత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

తిరుమలపై ఎల్‌నినో ఎఫెక్ట్.. అడుగంటుతున్న డ్యామ్‌లు..

తిరుమల : ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో ఎల్‌నీనో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వర్షాభావ పరిస్థితులతో శ్రీవారి కొండపై నీటి నిల్వలు తగ్గిపోతున్నాయి. అప్పుడప్పుడు తేలికపాటి వర్షాలు కురుస్తున్నప్పటికీ, జలాశయాల్లో నీటి మట్టాలు పెరగకపోవడం అధికారులు, భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది.గతంలో కేవలం సెలవు రోజుల్లో మాత్రమే తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండేది. కానీ, ఇటీవల రోజులతో సంబంధం లేకుండా నిత్యం లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తున్నారు. దీంతో కొండపై నీటి వినియోగం భారీగా పెరిగింది. తిరుమలలోని 7,500 అద్దె గదులు, 5 భక్తుల వసతి సముదాయాలు , బహిరంగ మరుగుదొడ్లు, ఇతర సేవలకు ప్రతిరోజూ సుమారు 60 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతోంది.తిరుమలలోని కుమారధార, పసుపుధార జలాశయాల్లో నీటి మట్టం పూర్తిగా అడుగంటిపోయింది.

నామ స్మరణమే.. శరణం!

ప్రపంచవ్యాప్తంగా భక్తులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే పండుగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. సర్వాకర్షకుడైన శ్రీకృష్ణుడి ఆవిర్భావ లీలనే కృష్ణాష్టమి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, భగవానుడి దివ్య ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ, ఆయన అపార కరుణను అనుభూతి చెందేందుకు ఒక మహత్తర అవకాశం. ఈ పవిత్ర దినం మన జీవితాల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపి, భగవంతుడితో మన సనాతన సంబంధాన్ని గుర్తు చేస్తుంది. శ్రీకృష్ణుడి జననం సాధారణ శిశువుల వలె సంభవించినది కాదు. వాస్తవానికి ఆయన పుట్టుక లేనివాడైనప్పటికీ, తన అంతరంగిక శక్తితో ఈ లోకాన అవతరించడం భగవానుడి దివ్య లీలల్లో ఒకటి. దేవాదిదేవుడు, పరబ్రహ్మం, సర్వశక్తిమంతుడైన శ్రీకృష్ణుడు కేవలం ఆయన స్వీయ సంకల్పం మేరకే లోకంలో అవతరిస్తాడు గానీ, భౌతిక ప్రకృతి నియమాలకు బద్ధుడై కాదు. మథురలోని కంసుడి కారాగారంలో దేవకీ వసుదేవులకు జన్మించినప్పుడు, శ్రీకృష్ణుడు శంఖ, చక్ర, గదా, పద్మాలతో చతుర్భుజ విష్ణుమూర్తిగా దర్శనమిచ్చాడు. తల్లి దేవకి ప్రార్థన మేరకు ఒక సామాన్య బాలుడిగా రూపాంతరం చెందాడు. శ్రీకృష్ణుడు అవతరించిన ఆ శుభ ఘడియలలో లోకమంతా ఆనందం, శాంతి నెలకొని, దిక్కులన్నీ ప్రసన్నమైనట్టు శ్రీమద్భాగవతం చెబుతుంది. అవతార లక్ష్యం.. సజ్జనులను రక్షించి, దుర్జనులను శిక్షించి, ధర్మాన్ని పునఃస్థాపించేందుకు తాను యుగయుగాన అవతరిస్తానని శ్రీకృష్ణుడే స్వయంగా ప్రకటించాడు. అంతేగాక, ఆయన జీవితం, లీలలు, బోధనలు మానవాళికి గొప్ప సందేశాన్ని అందిస్తాయి. శ్రీకృష్ణుడు కేవలం ఏడేళ్ల వయసులో తన చిటికెన వేలితో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి, దానిని ఏడు రోజుల పాటు నిలబెట్టాడు. ఇది ఆయన అసాధారణ శక్తిని, మనం ఆయన్ని ఒక సాధారణ మానవుడిగా చూడకూడదని నిరూపిస్తుంది. ఆయన లీలలు ప్రాపంచిక మాలిన్యాలకు అతీతమైనవి. శ్రీకృష్ణుడి జననం, కర్మల దివ్యత్వాన్ని తెలుసుకున్నవారు ఈ భౌతిక ప్రపంచంలోకి తిరిగి రారు, శాశ్వత ధామాన్ని చేరుకుంటారు. మానవ జన్మకు అంతిమ లక్ష్యం భగవంతునితో ప్రేమపూర్వక సంబంధాన్ని పునరుద్ధరించుకోవడమే! భగవద్గీతలో శ్రీకృష్ణుడు మానవాళికి అందించిన పరమ సందేశం 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ' (సమస్త ధర్మాలను త్యజించి నన్నే శరణు పొందు). ఇది మోక్షాన్ని పొందే అత్యంత సరళమైన మార్గం.



ఆధ్యాత్మికం

వార్డుల్లో పర్యటించాల్సిందే..సమస్యలను గుర్తించాల్సిందే.. పరిష్కరించాల్సిందే!

మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథ

మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ అక్టోబర్ 14: అధికారులు కార్యాలయాలకే పరిమితమైతే ప్రజా సమస్యలు కాగితాలకే పరిమితమవుతాయి.క్షేత్రస్థాయిలో అడుగుపెట్టి మూలాలను గుర్తిస్తేనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె హెచ్చరించారు.గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఆమె పర్యటన చేపట్టారు.ఈ పర్యటనలో వైస్ చైర్మన్ కోనధని కుమార్, ఆ వార్డు కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు, మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్‌తో పాటు వివిధ శాఖల కీలక అధికారులను వెంటబెట్టుకుని ఆమె వార్డులోని ప్రతి సందు,ప్రతీ గల్లీని కాలినడకన కలయతిరుగుతూ స్థానిక పరిస్థితులను,ఇబ్బందికర అంశాలను స్వయంగా పరిశీలించారు.ఎక్కడెక్కడ ఏ సమస్య పేరుకుపోయింది? ప్రజలు ఏయే ఇబ్బందులతో సతమతమవుతున్నారు? అనే వివరాలను కౌన్సిలర్‌ను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న తాగునీరు, వీధి దీపాలు మరియు పారిశుద్ధ్యం వంటి వివిధ సమస్యలపై ఆమె అధికారులతో మాట్లాడారు.ప్రజాక్షేత్రంలో పర్యటించి ఈ సమస్యలను మూలాల నుంచి గుర్తించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని తేల్చిచెప్పిన ఆమె...పేరుకుపోయిన ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే, వార్డులో దెబ్బతిని పాడైపోయిన రోడ్ల దుస్థితిపై ఆమె స్పందిస్తూ.. ఆ రోడ్ల సమస్యను త్వరలోనే శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు.ఈ పర్యటన కౌన్సిలర్ రమణ నాయక్,వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎం.ఏ. కరీం మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సంతాపం.

మిర్యాలగూడ. (ది క్రైమ్ న్యూస్): పట్టణంలోని అశోక్ నగర్‌కు చెందిన ఎం.ఏ. కరీం (80) వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కరీం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కరీం మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎం.డి. ఇలియాస్ ఖాన్, మగ్దుం పాషా, మోషిన్ అలీ, మాజీద్, మస్తాన్, గయాస్, అలీం, ఖలీల్, ఏఏ ఖాన్, షేక్ అహ్మద్, మౌలానా హకీమ్ సాహెబ్‌తో పాటు పలువురు మతపెద్దలు, ఇతరులు పాల్గొన్నారు.

ఏ ప్రభుత్వం వచ్చినా బీసీలకు చేసింది ఏమి లేదు

జనసేన నాయకులు నల్ల సురేష్ రెడ్డి

మధిర ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15 : మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం నాడు జనసేన మధిర నియోజకవర్గ జనసేన పార్టీ పి ఓ సి మెంబర్ పార్టీ డేవిడ్ అధ్యక్షత విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల సురేష్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు చేసింది ఏం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దామ రోజు వెంకటాచారి, జనసేన వీర మహిళ దీపకాల జన సైనికులు పగడాల పవన్ భరత్ పాల్గొనారు.

హుజూరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి: వొడితల ప్రణవ్..

జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ప్రభుత్వం ఈసారి రూ.25 లక్షలు కేటాయించిందన్నారు. లైటింగ్, డయాస్, తాగునీటి సౌకర్యంతో పాటు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా నిధులు కేటాయించామన్నారు. నియోజకవర్గంలోని 17 ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, మహిళలు సంతోషంగా పండుగను జరుపుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జమ్మికుంట మండల, పట్టణ పరిధిలో గురువారం 28 చెక్కుల ద్వారా రూ.11 లక్షల మేర నిధులు పంపిణీ చేసినట్లు ప్రణవ్ తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్నామని పేర్కొన్నారు. కౌశిక్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు.. కౌశిక్‌రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ప్రణవ్ హెచ్చరించారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా నిర్మించని వారు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో హుజూరాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 18 వేల కొత్త రేషన్ కార్డులు, మరో 22 వేల అదనపు చేర్పులు, తొలగింపులు చేపట్టినట్లు తెలిపారు. జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాల అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. వైద్య సేవల కోసం డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకు రుణమాఫీతో పాటు 67 వేల మంది రైతులకు రైతు భరోసా అందించామని ప్రణవ్ తెలిపారు. ఎస్టీపీలు, ట్రామా సెంటర్, ఏటీసీ సెంటర్ వంటి అభివృద్ధి పనులకు మంజూరులు తీసుకొచ్చామని చెప్పారు. దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని, దాన్ని నిలిపివేయాలని కౌశిక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ అభివృద్ధికి రేవంత్‌రెడ్డి కృషి.. 2009లో కొడంగల్ నుంచి కె.టి.రామారావు తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు 157 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చిందని, అదే నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి 10 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారని ప్రణవ్ పేర్కొన్నారు. 2014 నుంచి కొడంగల్ నియోజకవర్గ ప్రజల సౌకర్యాల కోసం రేవంత్‌రెడ్డి పనిచేశారని, పాలిటెక్నిక్ కళాశాల, కోస్గి బస్ డిపో ఏర్పాటు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు బస్ కనెక్టివిటీ పెంచారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు రోడ్లు మంజూరు చేయించడం, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సౌకర్యాన్ని పెంచడం వంటి పనులు చేపట్టారని చెప్పారు. అధికారం లేని సమయంలోనూ రేవంత్‌రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించి అనేక అభివృద్ధి పనులు చేశారని, ప్రస్తుతం కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు. తాను చెప్పిన విషయాల్లో తప్పు ఉంటే చర్చకు రావాలని కౌశిక్‌రెడ్డికి ప్రణవ్ సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ, విప్‌గా ఉన్న సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి కౌశిక్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. హుజూరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఫొటో లేకుండా పథకాల చెక్కులు పంపిణీ చేసే పరిస్థితి లేదని విమర్శించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యేగా చెప్పుకోలేని స్థితిలో ప్రజలు కౌశిక్‌రెడ్డిని ఉంచారని, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉండదని ప్రణవ్ అన్నారు.

గ్రామీణ పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు కల్పించాలి

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 15: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు చేపట్టి కరువు నివారణ చర్యలు తీసుకోవాలని. ఎల్ నీ నో కారణంగా వర్ష భావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో కార్మికులకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు చేపట్టాలి. తిరుమలాయపాలెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని. కరువు నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతంలో ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించాలని ఈరోజు గురువారం తిరుమలాయపాలెం మండల అభివృద్ధి అధికారి ఎం పి ఓ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అదనంగా రెండు లక్షల కోట్ల రూపాయల కేటాయించాలి. సంవత్సరానికి ?200 రోజు పని కల్పిస్తూ రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలి తదితర డిమాండ్స్ పై. దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితులు కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతంలో పని అడిగిన వారందరికీ ప్రభుత్వం పని కల్పించాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి రోజుకి 700 కూలి ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం మేరకు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనిని 150 రోజులు కల్పించాలి రోజు కూలి 600 ఇవ్వాలి. ఇందిరమ్మ భరోసా సంవత్సరానికి 12000 రూ అమలు చేయాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని వెంకయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండల అభివృద్ధి అధికారి ఎంపిఓ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రేపాకుల శివలింగం, ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఉన్నం నరేష్, తోకల సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

సక్సెషన్ కోసం రూ.5 లక్షల లంచం డిమాండ్..

రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన ముగ్గురు రెవెన్యూ అధికారులు

కీసర డిప్యూటీ తహసీల్దార్ సందీప్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణ పట్టివేత

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : సక్సెషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా కీసర తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ముగ్గురు రెవెన్యూ అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. కీసర డిప్యూటీ తహసీల్దార్ సందీప్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణ ఈ ఘటనలో ఏసీబీకి చిక్కినట్లు సమాచారం. ఈ సంఘటన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. కీసరకు చెందిన పన్నాల బుచ్చిరెడ్డి భార్య పన్నాల సుశీల ఇటీవల మృతి చెందారు. దీంతో ఆమె పేరు మీద సర్వే నంబర్లు 183, 184లో ఉన్న మూడు ఎకరాల భూమిని సక్సెషన్ ద్వారా తన పేరు మీదకు మార్చుకునేందుకు పన్నాల గిరిధర్ రెడ్డి సంబంధిత రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించారు. అయితే సదరు భూమి 22ఏ జాబితాలో ఉందని, సక్సెషన్ ప్రక్రియ పూర్తి చేయాలంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏసీబీ డీసీపీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సక్సెషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు డిప్యూటీ తహసీల్దార్ సందీప్ రెడ్డి సుమారు రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. భూమిని 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఆర్డీఓ కార్యాలయంలోనూ డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బాధితుడికి చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బాధితుడు గిరిధర్ రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ముందుగా రూ.2.50 లక్షల నగదును సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డికి అందజేసినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆ నగదును రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణకు ఇచ్చినట్లు తెలిసింది. బాలకృష్ణ ఆ డబ్బును డిప్యూటీ తహసీల్దార్ సందీప్ రెడ్డి గదిలోకి తీసుకెళ్లి ఆయన బ్యాగులో పెడుతున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ముగ్గురిని పట్టుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవల కోసం లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా భూముల సక్సెషన్, రికార్డుల మార్పిడి వంటి కీలకమైన రెవెన్యూ సేవల కోసం కార్యాలయాలను ఆశ్రయించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా పారదర్శకంగా సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు చేపట్టిన తదుపరి చర్యలు, దర్యాప్తులో వెల్లడయ్యే వివరాలు తెలియాల్సి ఉంది.

అమర పోలీసుల త్యాగాలను చాటిచెప్పేలా లఘుచిత్రాలు తీయండి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ ఫ్లాగ్ డే పోటీలకు ఈ నెల 23 వరకు ఎంట్రీల స్వీకరణ

గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : విధి నిర్వహణలో పోలీసులు అందిస్తున్న సేవలు, ప్రాణత్యాగాల వెనుక ఉన్న స్ఫూర్తిని చిత్రాల ద్వారా సమాజానికి పరిచయం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా యువతకు సూచించారు. అక్టోబర్ 21న జరగనున్న పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల యువత, ఆసక్తి గల ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. శాంతిభద్రతలను కాపాడే క్రమంలో, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తుచేసుకోవడమే ఈ పోటీల ఉద్దేశమని తెలిపారు. పోలీసుల విధి నిర్వహణ, సమాజ సేవ, త్యాగాలను ప్రతిబింబించే అంశాలను ఎంచుకోవాలని కోరారు. పోటీల్లో పాల్గొనేవారు పోలీసులకు సంబంధించిన అంశాలపై రూపొందించిన 3 ఫోటోలను, 3 నిమిషాల లోపు నిడివి గల ఒక లఘుచిత్రాన్ని ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ (ఎస్ఐబీ) కార్యాలయంలో సమర్పించాలి. ఫోటోల పరిమాణం 10 ఐ 8 అంగుళాలు ఉండాలి. లఘుచిత్రాన్ని పెన్‌డ్రైవ్‌లో వ్యక్తిగత వివరాలతో పాటు అందించాలి. కమిషనరేట్ పరిధిలో ఎంపికయ్యే 3 ఉత్తమ ఫోటోలు, 3 ఉత్తమ లఘుచిత్రాలను రాష్ట్రస్థాయి పోటీలకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపిస్తామని సీపీ వెల్లడించారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోలీసుల సేవలు, త్యాగాలను విస్తృతంగా చాటాలని కోరారు.

వ్యవసాయ రంగంలో మహిళా రైతుల పాత్ర కీలకం..

జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్) : గ్రామ నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బి. చత్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మహిళా రైతుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల పెంపుతో పాటు కుటుంబాల ఆర్థిక అభివృద్ధిలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడం ద్వారా మహిళా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళా రైతులకు వివరించారు. రానున్న రబీ కాలంలో అనుకూలమైన పంటల ఎంపిక, సాగు విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలందరూ కార్యక్రమంలో పాల్గొని మహిళా రైతులకు వివిధ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పించారు. జమ్మికుంట, వీణవంక, హుజూరాబాద్ మండలాలకు చెందిన మహిళా రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిపి మొత్తం 116 మంది పాల్గొన్నారు.

మంఖాల్ డివిజన్ అధ్యక్షుడిగా మేఘవాత్ రవిందర్ నాయక్.

మహేశ్వరం అక్టోబరు 15, (ది క్రైమ్ న్యూస్) : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మంఖాల్ 67వ డివిజన్ నూతన బిజెపి అధ్యక్షుడిగా మేఘవాత్ రవీందర్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మంఖాల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్ కి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో పాటు తనకు సహకరించిన బిజెపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ బిజెపి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కి ఘన నివాళి

సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు : దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్ చేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ఆయన కాంస్య విగ్రహానికి పటాన్ చేరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, సీనియర్ నాయకులు పరమేష్, అశోక్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఆశమ్, కొండల్, శ్యాం, షకీల్, రామ్మోహన్, వీరారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి

పటాన్ చేరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) : రామచంద్రాపురంలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన. పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థల అభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాశిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముప్పై రొండు లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతోపాటు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ విద్య సంస్థలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం మరింత పెరగాలని కోరారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, రౌండ్ టేబుల్ ఇండియా సైబరాబాద్ వన్ చైర్మన్ ప్రశాంత్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రాజు, సంస్థ ప్రతినిధులు లక్ష్య జైన్, నిర్మల్ గుప్తా, ఆనంద సాగర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భవానీ నగర్‌లో వైభవంగా దుర్గా నవరాత్రి వేడుకలు

20 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు..

భక్తి, సేవ, ఐక్యతకు ప్రతీకగా సంక్షేమ సంఘం

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : దేవీ నవరాత్రుల సందర్భంగా భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గత 20 సంవత్సరాలుగా కాలనీలో వినాయక చవితి, శ్రీరామనవమి, దసరా నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తోంది. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ కాలనీవాసుల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేస్తోంది. భక్తితో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఈ ఏడాది నవరాత్రి వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారి పూజా మండపాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. వివిధ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి ఉత్సవాల్లో పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొత్త అంజిరెడ్డి, ధన్‌పాల్ రెడ్డి, కొత్త రామారావు, సీతారాం రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్‌తో పాటు సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సేవ, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీవాసులందరినీ ఒక్కతాటిపైకి తీసుకువస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉత్సవాలు, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

ప్రతిభావంతుల శిఖరం యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల

- నేడు కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం
- 33 మంది ప్రముఖ పూర్వ విద్యార్థులకు సన్మానం

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 15: ఏడు దశాబ్దాల విద్యా ప్రస్థానంలో ప్రతిభావంతులు శిఖరం యస్ఆర్ ఢ బిజీ యన్ఆర్ కళాశాల. ఈ కళాశాలలో చదివిన లక్షలాది మంది విద్యార్థులు ఉభయ తెలుగు రాష్ట్రలతో పాటు దేశ సరిహద్దులను సైతం దాటి వివిధ రంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. శాస్త్ర సాంకేతిక రంగాలు,వ్యాపారరంగం, పారిశ్రామిక రంగం,పరిశోధనా రంగం, వైద్యరంగం, న్యాయశాస్త్రరంగం, సామాజిక, రాజకీయ జర్నలిజం రంగాల్లో సైతం రాణిస్తున్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సైతం కళాశాల బోధనా, అభ్యసన అనుభవాలు తోడ్పడ్డాయి. ఖమ్మం జిల్లాలో ఉన్న ఉద్యోగులు,రిటైర్ ఉద్యోగుల్లో 70 శాతం ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన వారు కావడం గమనార్హం. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల విద్యార్థులకు ఈ కళాశాల జ్ఞాన ప్రదాయిని, వరప్రదాయినిగా ఉంది. అప్పటినుండి ఇప్పటివరకు విశాలమైన ప్రాంగణం, ఆహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల విద్యాకుసుమాలు వికసించిన పూతోటగా వర్ధిల్లుతుంది. ఇప్పటికీ వందమందికిపైగా అధ్యాపక బృందం, యుజిసి న్యాక్ ప్లస్, ప్లస్ గుర్తింపుతో స్వయం ప్రతిపత్తి కలిగిన విద్యా సంస్థగా బాసిల్లుతుంది. మూడు వేల పైచిలుకు విద్యార్థులతో కళకళ లాడే యస్ఆర్ ఢబిజీయన్ఆర్ కళాశాల పేదప్రజల పాలిట కల్పతరువు అనడంలో సందేహం లేదు. ఈకళాశాలలో చదివిన విద్యార్థులు ఖ్యాతి శాస్త్ర వేత్తలు, వ్యాపార వేత్తలు, విద్యా వేత్తలు, పారిశ్రామిక వేత్తలు,రాజకీయ, సాంస్కృతిక, జర్నలిజం అనేక రంగాల్లో రాణిస్తూ కళాశాల ఖ్యాతిని ఇనుమడింప జేశారు. నేటితరం విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా ఉండడానికిగాను కళాశాల పూర్వ విద్యార్థి సంఘం (ఆలుమినీ)ఓ వినూత్న ఆలోచనకు రూపకల్పన చేసింది. ప్రతిఏటా కళాశాల నుండి వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన పూర్వ విద్యార్థులను సత్కరించి వారిద్వారా సందేశాలు అందించాలనే లక్ష్యంతో ఉంది. అందులో బాగంగా ఈఏడాది ఇటీవల కాలంలో మరణించిన కళాశాల పూర్వ విద్యార్థులను గుర్తు చేసుకోవడంతోపాటు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన 25మంది పూర్వ విద్యార్థులను సత్కరించుకోవాలని నిర్ణయించింది. వారి స్ఫూర్తి దాయకం సందేశాలు వినిపించాలని, కళాశాల గౌరవాన్ని మరింత ఇనుమడింప చేయాలని పూర్వ విద్యార్థుల సంఘం తన 2వ అపూర్వ సమ్మేళనం ద్వారా ప్రయత్నం చేస్తుంది. అక్టోబర్16 శుక్రవారం యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాలలో జరిగే పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంకు ఆహ్వానం పలుకుతున్నాము. సమావేశంకు హాజరై తమ వంతు పాత్ర నిర్వహించడం కూడా బాధ్యతగా భావించండి. ఈసమావేశంలో తొలిసారిగా రాజకీయ, సామాజిక, వ్యాపార, పారిశ్రామిక,న్యాయ, విద్యా,వైద్య, జర్నలిజం, పరిశోధనా రంగంలో పలువురు ప్రముఖులను ఎంపిక జేసి సత్కరించనున్నట్లు యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు,కవి, రచయిత , సీనియర్ జర్నలిస్టు నల్లమోతు తిరుమలరావు,కార్యదర్శి వీరవెల్లి ఆనంద్ కుమార్ లు తెలియజేశారు. తల్లి ఒడిలో సేద తీరిన పిల్లలు వలే పూర్వ విద్యార్థులు చదువులమ్మ ఒడిలో జరిగే సంబరాల్లో పాలుపంచుకోవాలని వారు పూర్వ విద్యార్థులకు పిలుపు నిచ్చారు.

ఖమ్మం 14,15వ డివిజన్‌లో వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 15: తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని 14,15వ డివిజన్ లో బతుకమ్మ వేడుకలు ఐదవ రోజు అట్టహాసంగా జరిగాయి. ఐదవ రోజైన ఈ వేడుకను స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా “అట్ల బతుకమ్మ”గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ. ఐదవ రోజు బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు బియ్యప్పిండి, మినప పిండితో తయారు చేసిన అట్లను (దోశలను) నైవేద్యంగా సమర్పించారు. అందుకే ఈ రోజును “అట్ల బతుకమ్మ”గా పిలుస్తారని తెలిపారు. డివిజన్‌లోని మహిళలు, యువతులు ఉదయం నుంచే పూలను సేకరించి, అందమైన గౌరమ్మను తయారు చేసుకున్నారని. సాయంత్రం వేళ బతుకమ్మలను రంగురంగుల పూలతో సర్దిన బతుకమ్మలను మహిళలంతా సిపిఐ శాఖ కార్యాలయం వద్ద పెట్టి బతుకమ్మ చుట్టూ చప్పట్లు చరుస్తూ,కోలాటం ఆడుతూ తెలంగాణ సాంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సామూహికంగా చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. “గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో” అంటూ వారు పాడిన పాటలతో డివిజన్ ప్రాంతమంతా మార్మోగింది. ఈ వేడుకలు డివిజన్‌లోని మహిళల మధ్య పరస్పర సంతోషాన్ని, ఐక్యతను పెంపొందించాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ఈ వేడుకలు అద్భుతంగా సాగాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను సమీపంలోని జలవనరుల వద్దకు తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేశారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు ఖమ్మం 15వ డివిజన్‌లో ఎంతో ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకటేశ్వర్లు, పగడాల శ్రీను, పర్వత సైదులు, మాకనబోయిన నాగేశ్వరరావు, భూమా జాను, తుపాకుల శ్రీకాంత్, కోటేశ్వరరావు, నాగరాజు, షేక్. ఫకీర్, చింతకాయల లక్ష్మినారాయణ, పగడాల వెంకటేశ్వర్లు, అమరారపు ఉపెందర్, చింతకాయల హనుమంతరావు, నాగటి నరేష్, దంతాల శ్రీకాంత్, పగడాల చంద్రశేఖర్,అమరారపు వెంకటమ్మ, లక్క రేణుకా, దంతాల రాధ,త్రివేణి, మాకనబోయిన పార్వతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్‌లో వైభవంగా దేవి శరన్నవరాత్రులు

భక్తులకు వరాలనిచ్చే శ్రీ ధనలక్ష్మీ దేవిగా అమ్మవారి దర్శనం.. శాస్త్రోక్తంగా హోమం

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : ఏ ఏస్ రావు నగర్ డివిజన్ పరిధిలో కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిప్రపత్తుల నడుమ ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. భక్తుల కొంగుబంగారమై, అష్టైశ్వర్యాలను ప్రసాదించే దివ్యస్వరూపిణి శ్రీ ధనలక్ష్మీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ?ఈ సందర్భంగా ఉదయం నుంచే మండపానికి కాలనీవాసులు, స్థానికులు, మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు. పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ సుప్రభాత సేవ, విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్రనామార్చనలు భక్తిశ్రద్ధలతో సాగాయి. సువాసినులైన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సర్వజన సౌభాగ్యం, లోకకల్యాణం మరియు కాలనీవాసుల సమగ్ర ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కాంక్షిస్తూ వేదపండితుల నేతృత్వంలో పవిత్ర హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమగుండంలో నవధాన్యాలు, సమిధలు సమర్పిస్తూ వైదిక క్రతువును పరిపూర్ణం చేశారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, విచ్చేసిన భక్తులందరికీ వేదాశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేసి, కాలనీ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ దివ్య వేడుకల్లో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎ.వి.ఆర్. దత్తు, ప్రముఖులు బొజ్జా రాఘవరెడ్డి, వి. పెంటయ్య గౌడ్, బి. జనార్దన్ గౌడ్, సి.హెచ్. మనోహర రావు, పెద్ది నవీన్ కుమార్, మాడ వెంకట్ రెడ్డి, ఫైళ్ళ మధుసూదన్ రెడ్డి, యం.యన్.చారి, తుమ్మ మాధవ రావు, రాధారం సహాదేవ, రామారం దశరథ గౌడ్, వంజరి ప్రవీణ్ కరిపె, మహిళా ప్రతినిధులు మల్కా రమాదేవి, సుభాషిణి, వాణితో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు కల్పించాలి

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 15: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు చేపట్టి కరువు నివారణ చర్యలు తీసుకోవాలని. ఎల్ నీ నో కారణంగా వర్ష భావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో కార్మికులకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు చేపట్టాలి. తిరుమలాయపాలెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని. కరువు నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతంలో ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించాలని గురువారం తిరుమలాయపాలెం మండల అభివృద్ధి అధికారి ఎం పి ఓ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అదనంగా రెండు లక్షల కోట్ల రూపాయల కేటాయించాలి. సంవత్సరానికి ?200 రోజు పని కల్పిస్తూ రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలి తదితర డిమాండ్స్ పై. దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితులు కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతంలో పని అడిగిన వారందరికీ ప్రభుత్వం పని కల్పించాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి రోజుకి 700 కూలి ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం మేరకు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనిని 150 రోజులు కల్పించాలి రోజు కూలి 600 ఇవ్వాలి. ఇందిరమ్మ భరోసా సంవత్సరానికి 12000 రూ అమలు చేయాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని వెంకయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండల అభివృద్ధి అధికారి ఎంపిఓ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రేపాకుల శివలింగం, ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఉన్నం నరేష్, తోకల సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

రీసర్వే షెడ్యూల్‌పై రైతులకు ముందస్తు సమాచారం అందించాలి

రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే నిర్వహించాలి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రీసర్వే బృందంలో ఇన్చార్జి అధికారి ,గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రీసర్వే నిర్వహించడానికి ముందుగా సంబంధిత భూములకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు. సర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను చేపట్టాలని సూచించారు.భూముల వాస్తవ విస్తీర్ణం, సరిహద్దులు, హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హద్దులను కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో గుర్తించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.రీసర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను జాగ్రత్తగా పరిశీలించాలని, హద్దులకు సంబంధించి ఏవైనా తేడాలు లేదా సందేహాలు గుర్తించినట్లయితే నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.రైతులకు రీసర్వే ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రీసర్వే ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను భూములకు కేటాయించే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే డి. సోమేశ్వర్, రీసర్వేకు సంబంధించిన నాయిబ్ తాసిల్దార్లు, లైసెన్సుడ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి సాగుకు దూరంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగు చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని సాగు నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పొలాలను బీడుగా ఉంచుకోవాలని తెలిపారు. వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను నివారించేందుకు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. వానాకాలం సీజన్‌లో ధాన్యం సేకరణకు సంబంధించి ముందస్తు అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు (పీపీసీ) ఎంత పరిమాణంలో ధాన్యం వచ్చే అవకాశం ఉంది, ప్రైవేటు మార్కెట్‌కు ఎంత పరిమాణంలో వెళ్లే అవకాశం ఉందనే అంశాలపై స్పష్టమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ధాన్యం సేకరణకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సరైన పంటల ఎంపికపై సూచనలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బి.ఎన్. రెడ్డి నగర్‌లో రూ.98 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం: బొంతు శ్రీదేవి యాదవ్

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : చర్లపల్లి డివిజన్ పరిధిలోని బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీలో రూ.98 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శంకుస్థాపన చేశారు. కాలనీ పెద్దలు జానా రెడ్డి, దామోదర చారి, స్థానిక ప్రముఖులతో కలిసి గురువారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ పనులతో కాలనీలో రహదారుల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొడిగ ప్రభు, రాజు గౌడ్, సదానందం, శంకర్, నవీన్, బాలు, కె. రాజు, సురేష్ మహారాజ్, టి. లక్ష్మణ్, చరణ్ చారి, వెంకట్ రెడ్డి, మూర్తి, చెన్నం గోపి, వెంకట్ గౌడ్, గణేష్ గౌడ్, మధు, భాను చందర్, సబిత, నవనీత, సంధ్య, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ మోసాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి.

మహేశ్వరం ఎస్ ఐ మారయ్య.

మహేశ్వరం అక్టోబరు 15 (ది క్రైమ్ న్యూస్) : సైబర్ మోసాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం ఎస్సై మారయ్య పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని కేసి తండా సమీపంలో ఉన్న మలబార్ గోల్డ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో 112, సైబర్ ఆర్థిక మోసాల పాలైతే 1930, నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సైబర్ మోసాల పారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు . నకిలీ ఫోన్ కాల్స్ అనుమానాస్పద లింకులు ఓటీపీ మోసాలు బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు బ్యాంకు వివరాలు వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దన్నారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను కలిగి ఉండటం వినియోగించడం విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ధనుంజయ్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షురాలికి అభినందన వెల్లువలు.

మహేశ్వరం అక్టోబరు 15, (ది క్రైమ్ న్యూస్) : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా పదవి బాధ్యతలు చేపట్టిన చిగురింత పారిజాత నర్సింహారెడ్డికి అభినందనలు పరంపర కొనసాగుతోంది భవిష్యత్తులో రంగారెడ్డి జిల్లాలో పార్టీకి ఉన్నతమైన స్థాయిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం మండలం సర్పంచ్ ఫోరం ప్రెసిడెంట్ నేనావత్ రాజు నాయక్, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునావత్ పాండు నాయక్, మాజీ సర్పంచ్ కిష్ణ నాయక్ , మాజీ ఎంపీపీ పాండు నాయక్ . తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇవ్వండి - లేదా డబ్బులు వాపస్ ఇవ్వండి

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్

గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి స్థలాల్లో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం కోసం ఇండ్లు నిర్మించుకుని ఉంటున్న పేద ప్రజలు విద్యుత్ మీటర్ కోసం మీ-సేవలో దరఖాస్తు చేసుకున్నారని, ఐతే నెలలు గడిచినా మీటర్ కనెక్షన్లు ఇవ్వకుండా ఆంక్షల పేరుతో విద్యుత్ అధికారులు పేద ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుని గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు ఇస్తామని ప్రకటనలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటుందని, కానీ పైసా పైసా కూడా బెట్టి గత మూడు దశాబ్దాలుగా రేకుల షెడ్డులో ఉంటూ, అట్టి రేకుల షెడ్డు లు శిథిలావస్థకు చేరి, కూలిపోయే దశలో ఉంటే వాటిని పునర్నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్న పేద ప్రజలు విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. వేలాది రూపాయలు మీ-సేవలో చెల్లించిన తరువాత కూడా మీటర్ కనెక్షన్ ఇవ్వకుండా, చెల్లించిన డబ్బులు వాపస్ ఇవ్వకుండా విద్యుత్ వినియోగదారులను మోసం చేస్తున్న విద్యుత్ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక బతుకమ్మ పండుగ

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయత, సమైక్యతకు నిదర్శనమని జిల్లా యంత్రాంగం పేర్కొంది. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల సాధికారతకు, సమాజంలో వారి కీలక పాత్రకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపింది. ప్రకృతి సమతుల్యతను కాపాడటంతోపాటు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని చాటిచెప్పే పండుగగా బతుకమ్మ ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొంది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సమన్వయంతో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, సంప్రదాయ నృత్యాలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సతీమణి రాధా, డిప్యూటీ కలెక్టర్లు మోక్షిత, బరీరా ఫరీద్, న్యాయాధికారి చంద్రావతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఎస్టీవో అలివేలుమంగ తదితరులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడారు. మహిళలంతా సంప్రదాయ దుస్తులు ధరించి పూల బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి పాటలకు మహిళలు ఉత్సాహంగా స్పందిస్తూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్‌తోపాటు కలెక్టరేట్ మహిళా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

జవహర్‌నగర్ పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష

బాధితురాలికి రూ.50 వేల పరిహారం

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి మేడ్చల్ జిల్లా న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో నిందితుడికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించగా, బాధితురాలికి రూ.50 వేల పరిహారం అందించాలని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో 2018లో క్రైమ్ నంబర్ 178/2018 కింద భారతీయ శిక్షాస్మృతిలోని 354, 448 సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మేడ్చల్ జిల్లాలోని అత్యాచారం, పోక్సో కేసుల త్వరితగతిన విచారణ, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం విచారణ చేపట్టింది. విచారణ అనంతరం 2026 అక్టోబరు 14న నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు వెలువరించింది. కాప్రా బాలాజీనగర్ పరిధిలోని సంతోష్‌నగర్‌కు చెందిన కలశెట్టి దినేష్‌కుమార్ (20) ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. న్యాయస్థానం భారతీయ శిక్షాస్మృతిలోని 448 సెక్షన్ కింద రూ.1,000 జరిమానా, 354 సెక్షన్ కింద రూ.1,000 జరిమానా విధించింది. పోక్సో చట్టంలోని 7, 8 సెక్షన్ల కింద మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.50 వేల పరిహారం మంజూరు చేసింది. ఈ కేసు పర్యవేక్షణాధికారిగా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదులు వ్యవహరించారు.

విద్యుత్ నగర్‌లో ఘనంగా దసరా ఐక్యత గీతం ఆవిష్కరణ

శ్రీదేవి ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ టీమ్ బృందానికి అభినందనలు

సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు : దసరా పండుగను పురస్కరించుకుని ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించడంతోపాటు పండుగ విశిష్టతను చాటిచెప్పే ఉద్దేశంతో రూపొందించిన 'దసరా ఐక్యత గీతం' ఆవిష్కరణ కార్యక్రమం విద్యుత్ నగర్‌లోని న్యూ ఎంఐజీ, రోడ్డు నంబర్ పదిలో శ్రీదేవి ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో. దసరా ఐక్యత గీతాన్ని ఆవిష్కరించి, పాట రూపకల్పనలో భాగస్వాములైన బృంద సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవి చారి, యువ కిషోర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజల్లో ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను పెంపొందించేలా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించడం అభినందనీయమని వారు అన్నారు. పాటలోని సందేశం ప్రజలకు చేరువ కావడంతోపాటు పండుగల ద్వారా సమాజంలో ఐక్యతా స్ఫూర్తి మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించిన ఆర్ఆర్ టీమ్ బృందానికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని శుభాకాంక్షలు తెలిపారు.

2బి బార్ల లాటరీ ఎంపికకు దరఖాస్తుదారులు హాజరుకావాలి

మేడ్చల్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్) : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 2బి బార్ల కేటాయింపునకు సంబంధించి ఈ నెల 16న లాటరీ విధానంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ తెలిపారు. అలియాబాద్--1, మూడుచింతలపల్లి--2, ఎల్లంపేట--2 బార్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ మేరకు సూచనలు జారీ చేశారు. అక్టోబర్ 16వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు షామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా బార్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ నిర్ణీత తేదీ, సమయానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించి సమయానికి హాజరుకావాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ విధానాలపై కార్మికుల తిరుగుబాటు

కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్

గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : సింగరేణి ప్రాంతంలో ఇటీవల నిర్వహించిన కార్మిక గర్జన సభ చరిత్రాత్మక విజయం సాధించిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభ విజయవంతం కావడానికి సహకరించిన కార్మిక సోదరులకు, వారి కుటుంబాలకు ఆ ప్రాంతం నుండి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలందరికీ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న తీవ్రమైన వ్యతిరేకత, కోపం స్పష్టంగా కనబడిందని ఆయన విమర్శించారు. సింగరేణిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, కేటీఆర్ వస్తున్నారన్న వార్తతో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేశారని కొప్పుల పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ ప్రాంతంలో సభ పెట్టినా ప్రజల స్పందన ఇదే విధంగా ఉంటుందని హెచ్చరించారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రీతిలో కార్మిక గర్జన సభ జరిగిందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి కార్మిక హక్కులను కాపాడుతామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. ?మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టేందుకు కార్మిక వర్గమంతా ఒక తాటిపైకి వచ్చిందని చందర్ తెలిపారు. ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన ఈ ప్రాంతం నుంచి కేటీఆర్ కార్మిక వర్గం పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని హెచ్చరించారని చెప్పారు. కార్మికులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా, అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.

నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించక పోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలహాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేందప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెలలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు

ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతంగా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తదితరులు అతిథి పాత్రల్లో తళుక్కుమన్నారు.

మధ్యతరగతి ప్రజల జీవితమే ..పేకమేడలు

నటుడు రాకేష్ వర్రే ఒక పక్క నటుడిగా సినిమాలు చేస్తూ, ఇంకో పక్క కొత్త టాలెంట్ ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవాళ్ళకి అవకాశాలు ఇస్తున్నాడు. రాకేష్ వర్రే ఇంతకు ముందు 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయకుడిగా విజయం సాధించాడు. తరువాత క్రేజీ యాంట్స్ అనే ఒక ప్రొడక్షన్ సంస్థని ప్రారంభించి నిర్మాతగా కూడా విజయం సాధించాడు. ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా 'పేకమేడలు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో తమిళ నటుడు వినోద్ కిషన్ కథానాయకుడిగా నటిస్తే అనూష క్రిష్ణ అతనికి జంటగా నటించింది. నీలగిరి మామిళ్ల దర్శకత్వం వహించారు. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజనీరింగ్ చదివాడు, పెళ్లయింది, బాబు కూడా వున్నాడు, కానీ భాద్యతలు లేకుండా ఎప్పుడూ మొబైల్‌లో పేకాడుతూ కాలం గడిపేస్తూ ఉంటాడు. పాపం భార్య కష్టపడి సంపాదించి ఇంటిలో దాచుకున్న డబ్బులు వెతికి మరీ తీసుకొని ఖర్చు పెట్టేస్తాడు. చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండానే, పెద్ద రియల్ ఎస్టేట్ డీల్ చేసేవాడిలా పోజులు ఇచ్చి ఒక్కసారిగా లక్షలు సంపాదించాలని అనుకుంటూ ఉంటాడు. ఆ కోవలోనే శ్వేత (రితికా శ్రీనివాస్) పరిచయం అవుతుంది, పరిచయం ఇంకాస్తా దూరం కూడా పోతుంది. ఇల్లు గడవడం కోసం భార్య వరలక్ష్మి (అనూష క్రిష్ణ) ఒక పోలీసాఫిసర్ ఇంట్లో పని చెయ్యడమే కాకుండా, కర్రీ పాయింట్ లాంటిది పెట్టి కష్టపడి డబ్బు సంపాదించాలి, కొడుకుని బాగా చదివించాలి అని అనుకుంటుంది. భార్య, బిడ్డ వారి గురించి ఆలోచన, భాద్యత లేని లక్ష్మణ్ తానొక పెద్ద వ్యాపారవేత్త అని చెపుతూ శ్వేత వెనకాల తిరుగుతూ ఉంటాడు. ఇంతలో అనుకోని సంఘటన ఒకటి జరుగుతుంది, లక్ష్మణ్ బండారం బయట పడుతుంది. శ్వేతకి, లక్ష్మణ్ కి మధ్య వున్న సంబంధం వరలక్ష్మి కి ఎలా తెలిసింది? తెలిసి ఆమె ఏమి చేసింది? శ్వేతకి లక్ష్మణ్ వ్యాపారవేత్త కాదన్న విషయం ఎలా బయటపడింది. భార్య భర్తల మధ్య చివరకి ఏం జరిగింది? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'పేకమేడలు' సినిమా చూడాల్సిందే. కొత్త టాలెంట్ కూడా ఈ చిన్న సినిమాలతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతూ వుంటారు. సహజంగా నటించి తన ప్రతిభని చూపించాడు. ముఖ్యంగా పతాకసన్నివేశంలో అదరగొట్టాడు. ఇక అనూష క్రిష్ణ కూడా వినోద్ కిషన్ కి పోటీగా ఎంతో అద్భుతంగా నటించింది. అసలు ఆమెని చూస్తే నిజంగానే వరలక్ష్మి అనే ఆమె వుంది అన్నంత సహజంగా నటించింది. పతాక సన్నివేశాల్లో భర్తపై తిరుగుబాటు చేసే భార్యగా ప్రేక్షకులతో చప్పట్లు కొట్టేంత బాగా చేసింది. రితికా శ్రీనివాస్ తన పాత్రకు తగ్గట్టుగా చేసింది. మిగతా పాత్రల్లో తమ పాత్రల పరిధి మేరకు చేశారు. రెండో సగంలో వచ్చే పాటలో మంచి భావుకత వుంది. సంగీతం, ఛాయాగ్రహణం బాగున్నాయి.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056